
# మద్యం చెర తొలగించిన మహిళ

**- ఎన్. జగన్ మాధవరావు**

'బ్రతుకు బుగ్గి చేసిన సారా' కథల పోటీలో ఈ వారం ఎన్నికయిన కథ



**మనిషి యవ్వనంలో ఉన్నప్పుడు కోరికలెన్నో చెలరేగుతాయి. మంచివి కావచ్చు, చెడ్డవి కావచ్చు! ఆ కోరికలు మనిషి ఎదుగుదలకన్నా వేగంగా పెరుగుతాయి. మనిషి మనసూ వశము తప్పిపోతుంది. వయసులో విషమ పరిస్థితి దాటిపోయాక వృద్ధాప్యంలో మాన్పించాలని చూసినా మారదు. అదంతే.**

స్పందన్ తల్లిదండ్రులకు పెద్ద కుమారుడు. ఇంటర్ చదువు అతి కష్టం మీద నెగ్గగలిగాడు. ఇంటి ఆర్థిక పరిస్థితిని బట్టి ఇంకా చదవాలని ఉన్నా చదువలేకపోయాడు. ఉపాధికి సంబంధం ఉన్న ట్రైనింగ్ ఏదైనా, చదువైనా సంవత్సరం, రెండు సంవత్సరాలలో పూర్తి జేసుకుని తమ ఇంటిని ఆదుకోవాలనీ స్పందన్ ఆరాటం!

పెద్దపల్లిలో ఐ.టి.ఐకి అప్లికేషన్ పంపించాడు. సెలక్టు అయినట్లు ఒక వారం లోనే కాల్ వచ్చింది. పెద్దపల్లిలో ఐ.టి.ఐ లో చేరిపోయాడు వైర్‌మన్ ట్రేడ్‌లో రెండు సంవత్సరాల ట్రైనింగ్‌లో. ఓ ఆదివారం పెద్దపల్లికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న రంగాపురంలో బంధువులింటికి బయల్దేరి వెళ్ళాడు. అది మొదటిరోజు రంగాపురంకు క్రొత్తగా వెళ్ళటం! మేనవదిన కరుణ ఇంటికి వెళ్ళితే సాదరంగా ఆహ్వానించింది. కుశల ప్రశ్నలు, మర్యాదలు జరిగిన తర్వాత వీరి ఇంటికి దగ్గరలోనే మా వదిన అక్కయ్య (తోటి కోడలు) గారిల్లు నుండి ఆహ్వానం వచ్చింది. చేసేది లేక వెళ్ళాడు స్పందన్.

"బాగున్నారా స్పందన్. మీది పూదూరు కదా! మా తల్లిగారి పుట్టిల్లు కూడా అదే! అంటే మా అమ్మగారు, మా నాన్నగారూ అక్కా తమ్ముళ్ళన్నమాట! చిన్నాన్న మీ పెదనాన్న పిల్లలు మీ నాన్న మా అమ్మ. తెలిసిందా!" అన్నది రమణమ్మ అనే ఆ ఇంటి ఇల్లాలు.

"మీరూ...."

"మీ మేనవదిన కరుణ లేదా! ఆమె, నేనూ అక్కా చెల్లెళ్ళం. అంటే ఈ ఇంటి యజమానుల భార్యలం. మీ అన్నయ్యలు వాళ్ళు. నీకు వదిననవుతాను. తెలిసిందా" రమణమ్మ మాటకారితనం ఆ ఇల్లంతా ప్రతిధ్వనించింది.

"ఆ...హా!" అని మౌనం వహించాడు స్పందన్.

"మీరు అన్నా తమ్ముళ్ళు - అక్కా చెల్లెళ్ళు ఎందరు" మళ్ళీ ప్రశ్నించింది రమణమ్మ.

"మేం నలుగురన్నదమ్ముళ్ళం. ముగ్గురు చెల్లెళ్ళు. అందరికన్నా నేనే పెద్దవాణ్ణి!" అన్నాడు స్పందన్.

"మేం నలుగురం అక్కా చెల్లెళ్ళం... నలుగురు అన్నా తమ్ముళ్ళు. అందరికన్నా చిన్న చెల్లెలు మాత్రం పెళ్ళికి రడీగా ఉన్నది" రమణమ్మ హుషారుగా చెప్పింది.

"అలాగా" అన్నాడేగానీ అతని మదిలో ఆలోచనా తరంగాలు తిరుగుతున్నాయి. ఈ ఆప్యాయత మాటల వెనుక ఏమున్నది. తన పెళ్ళికాని చెల్లెలు గురించి సమాచారం చెపుతున్నదంటే నన్ను దృష్టిలో పెట్టుకునే ఈ సంభాషణ దొర్లించింది అన్నమాట! అలాగే ఈ అనుకోని ఆతిథ్యం ఇస్తున్నది అందుకేనన్న మాట? మనసులో అనుకున్నాడు స్పందన్.

ఇంతలో 'టీ' ఆఫర్ వచ్చింది. "అబ్బె... ఎందుకండీ.... ఇందాక మా కరుణ వదిన ఇంట్లో తీసుకుని వచ్చాను" అన్నాడు ఇబ్బందిగా స్పందన్.

"ఫరవాలేదు స్పందన్. టీలు ఎన్నిసార్లు త్రాగినా ఏంకాదు" అన్నది ఆప్యాయంగా రమణమ్మ. స్పందన్ టీ తీసుకోక తప్పలేదు.

"ఈరోజు మా ఇంట్లోనే భోజనం... మీ

కరుణ వదినకు కబురు పంపించానులే... మా కరుణ ఏమీ అనుకోదు" గడగడా చెప్తేస్తోంది రమణమ్మ.

"అలా కాదు నాకు నాన్‌విజిటేరియన్ పెద్దగా అలవాటు లేదు. మామూలు భోజనమే అలవాటుంది" అతి వినయంగా అన్నాడు స్పందన్.

"నాన్ విజిటేరియన్ అంటే మాంసాహారమా.... నాకు అర్థం అయింది. మీకు ఏది తిన బుద్ధి అవుతుందో అదే భోజనం పెడ్తాం. మీరేం అంత భయపడకండి" అని రమణమ్మ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

స్పందన్ పేపర్ చదువుతూ కూర్చున్నాడు. ఇంతలో ఓ పదేళ్ళ అమ్మాయి లుంగీ చేత్తో పట్టుకుని వచ్చి "అంకుల్! ఇదిగో లుంగీ కట్టుకోండి!" అని అందించింది.

"నీ పేరేమిటి అమ్మాయీ?" అనడిగాడు స్పందన్.

"సౌమ్య. నేను మా ఇంట్లో పెద్దమ్మాయిని. నాకు ముగ్గురు చెల్లెళ్ళున్నారు. రమ్య, సుమతి, శాంతీ వాళ్ళ పేర్లు" తల్లిలాగే బిడ్డ సౌమ్య మాటకారి అన్పించింది.

తీగ లాగితే డొంకంతా కదిలినట్లుగా అన్పించింది.

"మా పిన్ని ఎల్లుండి వస్తుంది తెలుసా! మీరుంటారా ఎల్లుండిదాకా!" అనడిగింది సౌమ్య.

"అబ్బే- ఉండను. నాకు ఐ.టి.ఐ. ట్రైనింగ్ ఉన్నది కదా! రేపు వెళ్ళిపోతాను" అన్నాడు స్పందన్.

"ఉండండి అంకుల్- ఇక్కడ బాగా అనిపించటం లేదా?" అనడిగింది సౌమ్య.

"మీ ఊరు బాగానే ఉన్నది. కాని నేను ఉండలేను కదా!" అలా మాట్లాడుకుంటున్నప్పుడు ఆ ఇంటి యజమాని మోహన్‌రావు వచ్చి "బాగున్నావా! స్పందన్. నేను నీకు అన్నయ్యనవుతాను. సరే...టీ త్రాగావా?" అంటూనే లోపలికి వెళ్ళిపోయాడు.

ఒక అరగంట గడిచేసరికి భోజనానికి ఆహ్వానం వచ్చింది. భోజనం టేబుల్ ముందు కూర్చోగానే విందు భోజనమే ముందు నిలిచింది. అతిథి మర్యాదలూ బ్రహ్మాండంగా జరిగాయి. సాయంత్రం మందు విందు (కల్లు-తాటికల్లు) వద్దంటున్నా బలవంతంగా

# వింత జగతి



## చూసైనా నేర్చుకోవాలి

ఒక ప్రక్క గోద్రామారణహోమం అందర్నీ సిగ్గుతో తలవంచుకునేలా చేస్తోంటే, అదే గుజరాత్‌లోని ఒక అడవి సమీపంలో ఒక ఆవు, చిరుత జాతివైరం మాని స్నేహబంధంతో, సహజీవనం సాగిస్తున్నాయి.



## నగ్నంగా క్రీడలు

పాశ్చాత్య దేశాల్లో దేహాభిమానం తక్కువగా వుంటుంది. న్యూజిలాండ్‌లోని యువతులు సాగరతీరాన దిగంబరంగా క్రీడావినోదంలో మునిగి తేలుతున్నారు. 'నవ్విపోదురు గాక మాకేటి సిగ్గు' అంటూ ఆడుతున్న అతివలను ఏమను కోవచ్చు!

త్రాగించారు. వాళ్ళింట్లో స్పందన్ గెస్టు అన్న మాటే గానీ అంతా వాళ్ళిష్టంతోనే స్పందన్ శరీరాన్ని వాడుకున్నారు. మత్తుమందు కల్లుతో పూర్తిగా ఔట్ చేసారు. స్పందన్ అతిగా త్రాగినందువల్ల వాంతి చేసుకున్నాడు. తెల్లవారి కూడా అతిగా మర్యాదలు చేసి కల్లు విందు జేసారు. అన్నింటికీ కాదంటూనే వద్దంటూనే సేవించాడు. అలా దురలవాటుకు నాందీ ప్రస్థావన జరిగింది. రెండు సంవత్సరాల ఐ.టి.ఐ. పూర్తి చేసుకునేసరికి స్పందన్ త్రాగుడుకు బాగా అలవాటుపడ్డాడు. సారా, కల్లు, బ్రాందీ, విస్కీ అన్నింట్లో ఆరి తేరాడు. ఈ దురలవాటుతో పాటు కోపం, తాపం, ఉద్రేకం అన్నీ చెడ్డగుణాలు అలవడ్డాయి. ఒక సంవత్సరంలో సులోచనా స్పందన్‌ల వివాహం జరిగింది. పెళ్ళి పేరంటాలు జరిగాయి కాని ఉద్యోగం ఇంకా దొరకలేదు. అయినా ఉద్యోగాన్వేషణ చేస్తూనే ఉన్నాడు. అలా అలా ఒక ఆరు నెలలు గడిచేసరికి విద్యుత్ సంస్థలో అసిస్టెంట్ వైర్‌మెన్ ఉద్యోగం లభించింది. ఉద్యోగం ఆరు నెలలు గడిచేసరికి మద్యం-సారా అలవాట్లు ఉద్రితమయ్యాయి. ఈ మద్యం సేవ స్పందన్‌లో విపరీతమయ్యాయి. అన్నిటికన్నా తక్కువ ధర సారా ఎక్కువగా త్రాగుతున్నాడు. సులోచన నిద్రలేమితో, ఇంట్లో సరుకుల లేమితో, పిల్లల అవసరాలతో పూర్తిగా బలహీన మయింది. ఓ రాత్రి స్పందన్ గాయాలతో తోటి ఉద్యోగస్తుని సహాయంతో వచ్చాడు. సులోచన బిత్తరపోయింది. భయపడింది. ఏడ్చింది. 'ఏమిటిలా జరిగింది అనుకున్నది. భర్తను మద్యం చెర నుంచి ఎలా తప్పించటం'.

"బాగా త్రాగి బండిని ట్రాక్టర్‌కు గ్రుద్దాడు. నేనప్పుడు అక్కడనే ఉన్నాను కనుక సరిపోయింది. లేకుంటే అక్కడనే పడి కుక్కలకు, నక్కలకు ఆహారమయ్యేవాడు. కాస్త జాగ్రత్తగా చూసుకోండి. నేను హాస్పిటల్‌కు వెళ్ళి కట్లు కట్టించాను. ఈ మందులు రాత్రి వాడండి! నొప్పులు బాగా ఉన్నాయి కదా! మరి నేను వెళ్ళొస్తాను అమ్మా" అని ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు.

సులోచన మనసులో మధన పడుతున్నట్లుగానే జరిగింది. ఎప్పుడో ఒకసారి ఆక్సిడెంట్‌కి గురికాక తప్పదని సారా త్రాగడం మాని వెయ్యమని ఎంతగానో చెప్పి చెప్పి రోధించినా చెవిన వేసుకోక ఇష్టం వచ్చినట్లు చేసి నన్ను హింసించి తానూ గాయాల పాలయ్యాడు కదా! సులోచన మనసంతా ఆవేదన.

'రాజకీయ పార్టీల నాయకులను నిలదీసే సమయం వచ్చింది. సంపూర్ణ మద్య నిషేదం విధిస్తేనే ఓటేస్తాం! మా మహిళా సమాజం అంతా ఎదుర్కొని నిరాహారదీక్ష చేస్తాం! మద్య నిషేధన ప్రక్షాళన గావిస్తాం! ఇలా ఆలోచనలో ఉండగా స్పందన్ "అబ్బా.... అమ్మా...." మూలుగులు వినవస్తున్నాయి.

"మీ అతి త్రాగుడుకు దేవుడు మీకు చక్కని బుద్ధి చెప్పాడు. మీకు బుద్ధి వస్తుందో రాదో గానీ మమ్ములను, పిల్లలను చంపుతున్నారు. మీకేమైనా అయితే మా బ్రతుకులు ఏమయ్యేవి. తెల్లవారేవి. అడుక్కుని తినే వాళ్ళం! మమ్మల్నిలా ఎందుకు బాధిస్తారండీ!" వెక్కి వెక్కి ఏడుస్తూ అరవసాగింది.

"నాకేమయింది. ఈ దెబ్బలేమిటీ!" తను ఉన్న పరిస్థితిని చూస్తూ అడిగాడు స్పందన్.

"ఏమయిందా! బాగా త్రాగి ట్రాక్టర్ను గుద్దారట! మీ ఫ్రెండ్ అక్కడే ఉండి చూడటం వల్ల మీకు మేలు జరిగింది. లేకుంటే ఏమయ్యేవారు? మాకు కాకుండా పోయేవారు" అంటూ సులోచన ఏడ్చింది.

"అలాగా... అవును నిజమే... జ్ఞాపకం వస్తోంది.... రాత్రి నేనేదో దానికి గ్రుద్దినట్లు... స్పృహ కోల్పోయినట్లు ఉన్నాను. నిజంగా నా తప్పే.... బాగా త్రాగటం వల్ల జరిగింది. నన్ను క్షమించు సులోచనా! ఇక ఎప్పుడూ త్రాగను... ప్రామిస్ చేస్తున్నాను" అన్నాడు బాధగా స్పందన్

"మీ త్రాగుబోతువాళ్ళకు మాటలు ఇప్పటి వరకే ఆ తర్వాత మర్చిపోయి మళ్ళీ ఎప్పటి తంతే మొదలు అవుతుంది. మిమ్ములనెవరు నమ్ముతారు" అన్నది కోపంగా సులోచన.

"ఇది నిజం. నాకిష్టమైన శ్రీజ మీద ఒట్టేసి చెపుతున్నాను. నిజంగా త్రాగనంటే త్రాగను. నన్ను నమ్ము!"

"మీ చిన్న బిడ్డ శ్రీజ మీద ఒట్టేసి చెబుతున్నారు కనుక నమ్ముతున్నాను. మీరు గనుక మళ్ళీ త్రాగి వస్తే మాత్రం నేనూ నీ బిడ్డలు ఉండము. తెల్సిందా! మీకు బుద్ధి లేదు. ముగ్గురు బిడ్డలున్నారు. వాళ్ళ చదువులూ, పెళ్ళిళ్ళూ, పేరంటాలూ, వాళ్ళ అచ్చటా, ముచ్చటా అన్నీ తీర్చే కాలం మీ ముందున్నది. అవన్నీ మరచి, మీ భార్య, బిడ్డలు, వాళ్ళ ఆలనా పాలనా మరచి ఎలా త్రాగ బుద్ధి వేస్తుందండీ....." సులోచన బాగా కోపంతో అరచింది. స్పందన్ కళ్ళు మూసుకొని మౌనంగా పడుకుండిపోయాడు.

"నొప్పులుగా ఉన్నాయా! ఈ టాబ్లెట్స్ వేయమంటారా!" కుదుపుతూ అడిగింది సులోచన.

"అవును. నొప్పులు బాగా ఉన్నాయి" అన్నాడు నొచ్చుకున్నట్లు బాధగా. సులోచన టాబ్లెట్స్, నీళ్ళూ తెచ్చి త్రాగించింది.

కొంచెం సేపు మౌనంగా ఉన్న తర్వాత స్పందన్ అన్నాడు "మీ అక్కయ్య ఇంట్లో నాకు త్రాగుడు అలవాటు చేసారు. ఆ అలవాటు దిన దిన ప్రవర్థమానమై ఈరోజు ఆక్సిడెంట్లో గాయాల పాలైపోయ్యేట్లు చేసింది. ఆనాడు అలా త్రాగుడు అలవాటు కాకుంటే ఈనాడు ఇలా అయ్యేది కాదు. తప్పంతా మీ అక్కయ్యదే" అన్నట్లు దెప్పి పొడిచాడు స్పందన్.

"అక్కయ్య ఇంట్లో అలవాటు చేసుకోమనీ ఎవరన్నారు. మీకిష్టంలేనిది ఎందుకు త్రాగారు. త్రాగినవారందరూ క్రింద పడిపోయేట్లు, అక్సిడెంట్ చేసుకునేట్లు త్రాగుతారా!"

"ఏదో నా ప్రారబ్ధం... నా ఖర్మ అనుకుందాంలే... నాకు మాత్రం 'సారాయి జ్ఞాపకం వస్తే ..... అసహ్యం కలుగుతోంది. నిజంగా ఇప్పుడు సారా పట్ల నిజంగా ఏవగింపుగానే ఉన్నది" అన్నాడు స్పందన్.

"అలా మీకు అసహ్యం కలగాలి. నా ఇల్లు ఆనందంతో, సౌభాగ్యంతో, ఆరోగ్యంతో కళకళలాడాలి. అదే నా కోరికండీ! భగవంతుడు నా కోరిక మన్నించాడు. మీకు నయమైన తర్వాత బాసర సత్యసాయి బాబాను దర్శించుకుంటాను. నా భర్తను రక్షించినందుకు పూజలు చేస్తాను" సంతోషంగా ఉత్సాహంగా అన్నది సులోచన.

"సరే నీ ఇష్టం. నీవన్నట్లుగానే బాసర వెళ్ళొద్దాం! నా ఇంటి దేవత మాట కాదనగలనా!" స్పందన్ భార్య ఆనందంలో పాలు పంచుకున్నాడు.

## కథలు రాయాలని వుందా?

**నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.**

**ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.**

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఎటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి. లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు. కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటిపేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో వారానికి ఒక ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**

**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది. మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షిక'కు అని రాయడం మరవకండి.

**- ఎడిటర్**

**ఈ రచయితకు బహుమతి సొమ్ము త్వరలోనే అందజేయబడుతుంది.**

**- ఎడిటర్**